ఘనంగా గణతంత్ర దినోత్సవం

ముషీరాబాద్/అంబర్‌పేట/గోషామహల్/నాంపల్లి/ఓల్డ్‌సిటీ జోన్ బృందం, జనవరి 26: అంబర్‌పేట నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్లలోని బస్తీలు, కాలనీల్లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో జెండాను ఎగురవేయగా, నల్లకుంటలో కార్పొరేటర్ వై.అమృత, బాగ్‌అంబర్‌పేటలో కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి, గోల్నాకలో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, అంబర్‌పేటలో కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, కాచిగూడలో కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్ యాదవ్, ఛే నంబర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, డీడీ కాలనీలో బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే వివిధ అసోసియేషన్‌లు, యువజన, బస్తీ సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి.

– దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్‌లో మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే గోపాల్ ఆవిష్కరించారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మానరేశ్

అంబర్‌పేట : బాగ్‌అంబర్‌పేట డీడీ కాలనీలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మవెంకటరెడ్డి

సుల్తాన్‌బజార్ : కోఠిలో జరిగిన కార్యక్రమంలో ఇసామియా బజార్ అసోసియేషన్ నాయకులు గోవింద్‌రాఠి, శైలేందర్‌యాదవ్ తదితరులు



మెహిదీపట్నం : టోలిచౌకి ఎండీలైన్స్‌లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్

సింగరేణి భవన్‌లో సింగరేణి ఈడీ, ఛీఫ్ విజిలెన్స్ అధికారి డాక్టర్ అల్విన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సింగరేణి సాధిస్తున్న ప్రగతిని, లక్ష్యాలను వివరించగా.. మార్కెటింగ్ జీఎం జి.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. -తెలుగు యూనివర్సిటీ

తెలుగు యూనివర్సిటీ : జెండావిష్కరణలో పాల్గొన్న వైస్ చాన్సలర్ ఆచార్య టి.కిషన్‌రావు, ఉపాధ్యక్షుడు ఆచార్య టి.కిషన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, వర్సిటీ ఉద్యోగులు

సుల్తాన్‌బజార్ : నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో సుల్తాన్‌బజార్‌లోని కార్యాలయం ఆవరణలో జెండా ఆవిష్కరించిన హైదరాబాద్ కేంద్ర ప్రాంతీయ సంచాలకుడు పి.సుబ్రహ్మణ్యం

మెహిదీపట్నం : ఎన్ఎండీసీ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్, నాయకులు

మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ

బషీర్‌బాగ్‌లోని తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృసంఘం కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాతృసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహన్, ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణామాచార్యులు విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేసి, గ్రేటర్ హైదరాబాద్‌లోని వంద మంది విద్యార్థులకు, మున్సిపల్ కార్మికులకు బ్యాగులు, చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, రాగఫణి రవీంద్రచారి, డి.వీరాచారి, నాగారం భాస్కరాచారి, దాసోజు పుష్పలత, యశోద పాల్గొన్నారు. *- రవీంద్రభారతి, జనవరి 26*

కిసాన్ మోర్చా ర్యాలీ

కవాడిగూడ, జనవరి 26 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డు నుంచి ఇందిరాపార్కు ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు రాయల చంద్రశేఖర్, టి. సాగర్, పశ్యపద్మ, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ నెల26 నుంచి ఫిబ్రవరి16వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై ఇంటింటికి కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రజలను చైతన్యపరుస్తామన్నారు. రైతు సంఘం నాయకులు భిక్షపతి, వెంకన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

మెహిదీపట్నం : గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ తదితరులు

అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్, ఏఎంఓహెచ్ జ్యోతిభాయి తదితరులు

జెండాను ఆవిష్కరిస్తున్న అంబర్‌పేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె.రాంచందర్‌గుప్తా

ఛే నెంబర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి

నాంపల్లిలోని హైదరాబాద్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి వందనం సమర్పిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ జి.వసుంధర

కోఠిలోని డీఎంహెచ్ఎస్ ఆవరణలో జెండావిష్కరించిన కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆర్‌వీ కర్ణన్, డీహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్, డీఎంఈ డాక్టర్ త్రివేణి

సుల్తాన్‌బజార్ : జెండావిష్కరించిన ప్రభుత్వ ప్రసూతి దవాఖాన ఆవరణలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ కె.రాజ్యలక్ష్మి

రాష్ట్ర కురమ సంఘం కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం

అంబర్‌పేట : జెండా ఎగురవేస్తున్న ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా.రోహిన్‌కుమార్‌రెడ్డి

డీడీ కాలనీలో జెండాను ఎగురవేస్తున్న బీజేపీ జాతీయ నాయకుడు మురళీధర్‌రావు

చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

లంగర్‌హౌస్ డివిజన్ ఇబ్రహీంబాగ్‌లో గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న నాయకులు వినాయక దయానంద్ తదితరులు

రవీంద్రభారతిలో జెండావిష్కరించిన సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి, సిబ్బంది తిరుపాల్, హేమలతారెడ్డి

వీఎస్టీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న యూనియన్ చీఫ్ ఆప్ వైస్ ప్రెసిడెంట్ హరి సిల్వెస్టర్ తదితరులు

రహీంపురాలోని ప్రమోద్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో జెండావిష్కరిస్తున్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు సదానందం గుప్తా

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన వాటర్‌వర్క్స్ దారుషిఫా సెక్షన్‌లో సెక్షన్ యూనియన్ నాయకులు డి.యాదగిరి డీజీఎం కిశోర్

మంగళ్‌హాట్ డివిజన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన డివిజన్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్

ఉస్మాన్‌గంజ్‌లోని బాస్ అనాథ శరణాలయంలో వేడుకల్లో పాల్గొన్న బాస్ అధ్యక్షుడు క్యాతం రాధాకృష్ణ, విజయ్ భాస్కర్, రాకేశ్, రాజేశ్వర్

కార్వాన్ కమేలా రోడ్‌లో జాతీయ జెండా ఆవిష్కరించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్, కార్వాన్ కార్పొరేటర్ ఎం. స్వామి తదితరులు



కవాడిగూడలో న్యాయవాదులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేస్తున్న తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి, తదితరులు

కవాడిగూడ డివిజన్‌లోని రోటరీ కాలనీలో బీఆర్ఎస్ నేత బండారి యాదగిరి, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ తదితరులు

ఇందిరాపార్కు చౌరస్తాలో జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ రచనశ్రీ, తదితరులు

హైదరాబాద్ నగర పేద ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించిన యూపీహెచ్‌సీ ఆర్‌హెచ్ఎఫ్‌డబ్ల్యూటీసీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డిని ప్రభుత్వం గుర్తించి ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా ఎంపిక చేసింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి డాక్టర్ మనోజ్‌రెడ్డికి సర్టిఫికెట్‌ను అందజేశారు. **- కాచిగూడ**

వాసవి సేవా కేంద్రం ఆధ్వర్యంలో..

ముషీరాబాద్‌లోని వాసవి సేవా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో జాతీయ పతాకావిష్కరణ గావిస్తున్న తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా. *- జూబ్లీహిల్స్, జనవరి 26*

పద్మశాలీ మేళాకు విశేష స్పందన

కవాడిగూడ, జనవరి 26: నగరంలో ఉన్న పద్మశాలీ కుటుంబాలు కలుసుకునేందుకు ప్రతి యేటా నిర్వహించే పద్మశాలీ మేళా నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాపార్కులో నిర్వహించిన 45వ పద్మశాలీ మేళాకు పద్మశాలీల నుంచి విశేష స్పందన లభించిందని పద్మశాలీ మేళా కమిటీ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ తెలిపారు. మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ పాల్గొని మేళా ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ మేళా కమిటీ ఉపాధ్యక్షుడు అనంత రాములు, ప్రధాన కార్యదర్శి పి. నాగరమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి

పద్మశాలీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా రాణించాలంటే ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం ఇందిరాపార్కులో నిర్వహించిన పద్మశాలీ రాజకీయ చైతన్య వేదిక జరిగింది. ఈ వేదికకు మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మార్త రమేష్, అఖిల భారతి పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, ముషీరాబాద్ నియోజకవర్గం సంఘం అధ్యక్షుడు సుదేష్ పాల్గొన్నారు.

గన్‌ఫౌండ్రీలోని జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో డీఈవో ఆర్.రోహిణి జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ అధ్యక్షుడు డేవిడ్ పాల్గొన్నారు.



కోఠిలోని ఈఎన్‌టీ దవాఖానలో సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆర్ఎంవో డాక్టర్ జయమనోహరి,టీఎన్జీవో ఈఎన్‌టీ యూనిట్ అధ్యక్షుడు తూముకుంట రాజు, సభ్యులు

సేవా భావంతో పనిచేసినప్పుడే గుర్తింపు

సేవ భావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు ఉంటుందని, అందుకు ప్రతి ఒక్కరూ మానవత దృక్పథంతో ముందుకు సాగాలని సీల్‌వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బరావు అన్నారు. వైశ్యహాస్టల్, వైశ్యహాస్టల్ ట్రస్ట్‌బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ వైశ్య హాస్టల్‌లో దయానంద్ భవన్ సమితి వేద పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఐరన్ మంచాలను ఉచితంగా అందజేశారు. వైశ్యహాస్టల్ అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్, విశ్వనాథం నాగేశ్, పబ్బతి రవిప్రసన్నకుమార్, కూర రఘువీర్, పి.రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. *- కాచిగూడ, జనవరి 26*

మనుషుల్ని సమానంగా గుర్తించడం లేదు

కులం అనేది ఒక నిచ్చనమెట్ల వ్యవస్థ అని, ఈ వ్యవస్థలో అందరి మనుషుల్ని సమానంగా గుర్తించడం లేదని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ రాధారాణి అన్నారు. శుక్రవారం ఇందిరాపార్కులో కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో 'కులాంతర మతాంతర వివాహితుల మేళా' 52వ వార్షిక సమావేశం సంఘం అధ్యక్షుడు ఎండీ. వహీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని ఆమె పలువురితో కలిసి ఆవిష్కరించారు. రంగారెడ్డి జిల్లా జడ్జి వై.జయప్రసాద్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, కేంద్ర సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్‌వీ సత్యనారాయణ, మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షుడు బి. సాంబశివరావు, అరుణోదయ సాంస్కృతిక సమాక్య అధ్యక్షురాలు విమలక్క, జేవీవీ సలహాదారు టీవీ రావు, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు రమేశ్, కుల నిర్మూలన సంఘం గౌరవ సలహాదారు జ్యోత్స్న, వి. లక్ష్మీనాగేశ్వర్, సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి బీబీషా, ప్రధాన కార్యదర్శి డీఎల్ కృష్ణచంద్ పాల్గొన్నారు. *- కవాడిగూడ, జనవరి 26*

త్యాగధనులను స్మరించుకోవాలి

నాంపల్లి కోర్టులు, జనవరి 26 (నమస్తే తెలంగాణ) : రాజ్యాంగాన్ని రూపొందించేందుకు విశేషంగా సేవలందించిన త్యాగధనులను స్మరించునేందుకు రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని శుక్రవారం నాంపల్లి కోర్టుల ఇన్‌చార్జి, జిల్లాజడ్జి ప్రేమావతి స్పష్టం చేశారు. పోలీసుల వందన స్వీకారం తర్వాత త్రివర్ణపతాకాన్ని ఆమె ఎగురవేశారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ స్వేచ్ఛావాయువులు పీల్చుకునేందుకు రూపొందించిన రాజ్యాంగాన్ని భారతపౌరులు అనుసరించాలని, చట్టాలను ఉల్లంఘించేందుకు ఉపక్రమించరాదన్నారు. సీబీఐ కోర్టుల ప్రాంగణంలో సీబీఐ ప్రిన్సిపల్ జడ్జి రమేశ్‌బాబు పతాకాన్ని ఆవిష్కరించారు. ఆటల పోటీల్లో పాల్గొన్న కోర్టు సిబ్బందికి ఆమె చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, తదితర పోటీల్లో గెలిచిన న్యాయవాదులకు సైతం బహుమతులందించారు. నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ సైతం పోటీల్లో గెలుపొందిన విజేతలకు కొత్తచట్టాలకు చెందిన పుస్తకాలను బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీబీఐ జడ్జి రమేశ్‌బాబు, అధ్యక్షులు కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి షావుకారి శ్రీనివాస్, సభ్యులు, డిఫెన్స్ కౌన్సిల్ డి.అనంతరఘు, సిబ్బంది పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, జనవరి 26 : పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి(50)శుక్రవారం ఫలక్‌నామ–ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌ల మధ్య కందికల్ గేట్ సమీపంలో పట్టాల పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. వివరాలకు 8143807592లో సంప్రదించాలని కోరారు.